క్లుప్తంగా

అక్రమ కట్టడాలపై చర్యలు

ఎటపాక: ఏజెన్సీలో నిర్మించిన అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలు మార్లు అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏజెన్సీ చట్టాలను కాపాడి, అక్రమ కట్టడాలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తహసీల్దార్‌గా రామ్మోహనరావు



పెదబయలు: మండల తహసీల్దార్‌గా డి.రాజ మోహన్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన శ్రీకాకుళం జిల్లా టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు. ఇక్కడ ఇప్పటివరకు తహసీల్దార్‌గా పనిచేసిన చిరంజీవి పడాల్‌ను పాడేరు సబ్‌కలెక్టర్‌కు ఆఫీసుకు అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా బదిలీ అయ్యారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



బోరు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కామరాజుదొర

గంగవరం : కొత్తాడ పునరావాస కాలనీలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు కొత్తాడ సర్పంచ్ శారపు కామరాజుదొర తెలిపారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం కొత్తాడ కాలనీలో బోరు ఏర్పాటు పనులను ఆయన ప్రారంభించారు. తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దృష్టికి తీసురాగా వారు స్పందించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. మాజీ సర్పంచ్ సంకురుదొర, నాయకులు సింగారమమ్మ, కార్యదర్శి అజయ్ తదితరులున్నారు.

సంఘాల బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న బైబిల్ సొసైటీ ప్రతినిధి ప్రసాద్

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని క్రైస్ట్ చర్చిలో బైబిల్ సొసైటీ కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. కార్యక్రమంలో సొసైటీ బ్రాంచ్ అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ క్రైస్తవ సంఘాల బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. సంఘాల తరపున ప్రత్యేక కార్యక్రమాల కోసం అందరూ సహకారం అందించాలన్నారు. సంజీవ్‌కుమార్, ప్రభుదాష్, బాబూరావు, శ్యాముల్, కెందు, సాల్మన్ అభిషేక్, మనోహర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సూచనలు



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న లిప్ కో–ఆర్డినేటర్ కల్పన

రాజవొమ్మంగి: స్థానిక విద్యా వనరుల కేంద్రంలో బుధవారం జరిగిన ఎల్ఐపీ (లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం) కార్యక్రమంలో బోధనపై మెలకువలను లిప్ కో–ఆర్డినేటర్ కల్పన ఉపాధ్యాయులకు వివరించారు. ఎల్ఐపీ పద్ధతిలోనే లెసన్ ప్లాన్స్, డైరీలు రాయాలని, టీచింగ్ పీరియడ్, ప్రాక్టీస్ పీరియడ్స్‌ను విడివిడిగా బోధించాలని, మధ్యంతర పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఎంఈవో సూరయ్యరెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గంగవరం: ఆముదాలబంద, కుసుమరాయి, లక్కొండ, దొరమామిడి గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను మండల పరిషత్ పర్యవేక్షకులు సిద్దేశ్వరరావు పరిశీలించారు. కేంద్రాల భవనాల పరిస్థితి, సౌకర్యాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన చెప్పారు.



ముంగిటకే సేవలు

..ఏళ్ల తరబడి అస్తవ్యస్తంగా రేషన్ పంపిణీ జరిగేది.. టీడీపీ పాలకులు కనీసం రేషన్ సరకులను సక్రమంగా అందించలేని దుస్థితి ఉండేది..అదంతా గతం... నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఇంటి ముంగిటకే రేషన్ సరుకులు అందుతున్నాయి.. ఒక ప్రాంతంలో పంపిణీ పూర్తయితే మరో ప్రాంతానికి వెళ్తారు. వీటన్నింటి కంటే రేషన్ ఎప్పుడు పంపిణీ చేస్తారో ముందుగా గ్రామ వలంటీర్ల ద్వారా సమాచారం అందిస్తారు. వినూత్న రీతిలో పథకాలు అందిస్తూ సంక్షేమం చేరువ చేస్తూ సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

అరకులోయటౌన్: ఉదయం 8 గంటలకే రయ్ రయ్‌మంటూ ప్రత్యేక సైరన్ వేసుకుంటూ రేషన్ సరుకులతో ఎండీయూ వాహనం ఇంటి ముంగిటకు వచ్చి ఆగుతుంది.. బియ్యం, ఇతర సరకులను లబ్ధిదారులకు పంపిణీ జరుగుతోంది...ఇలా వీధి వీధిన..గ్రామా..గ్రామాన రేషన్ లబ్ధిదారుని చెంతకే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తోంది... నాడు టీడీపీ ప్రభుత్వ హయాంలో రేషన్

ఎండీయూ వాహనాలతో ఇంటి వద్దకే సరుకులు

రేషన్ పంపిణీపై ప్రత్యేక నిఘా



ఎండీయూ వాహనం

సరుకులు తీసుకోవాలంటే కొండలు, గుట్టలు ఎక్కి సుదూరంలోని ప్రాంతానికి వెళ్లాల్సి ఉండేది..అష్ట కష్టాలు పడి వెళ్లినా సరుకులు అందేవి కావు..మరలా వచ్చే నెల వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి

నాడు రేషన్ కోసం పరేషాన్

గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ సరుకుల కోసం పడిగాపులు పడేవారు. కిలోమీటర్లు దూరం నడుచుకుంటూ, కొండలు, గుట్టలు దాటుకుంటూ వెళ్లే వారు.. ఇన్ని కష్టాలు పడి వెళ్లినా రేషన్ అందడం ప్రశ్నార్థకంగా ఉండేది.. అరకొర రేషన్ సరకులను నెత్తిన మోసుకుంటూ నానా యాతనతో ఇంటికి వచ్చేవారమని గిరిజనులు చెబుతున్నారు. అధ్వాన రహదారులతో రవాణా సదుపాయం లేక కాలినడకన గ్రామాలకు సుదూరంలోని ఏర్పాటుచేసిన కేంద్రం వద్ద రేషన్ పంపిణీ జరిగేది. ఎప్పుడు సరుకులు ఇస్తారో..అసలు రేషన్ ఉంటుందో లేదో తెలియని పరిస్థితి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు..



బోసుబెడ గ్రామంలో వాహనం ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

సీఎం జగన్‌పాలకు హ్యాట్సాఫ్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక గిరిజన ప్రాంతాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. శివారు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడంతో రవాణా సదుపాయం మెరుగుపడిందని గిరిజనులు చెబుతున్నారు. గ్రామ వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేశారని చెబుతున్నారు.దీంతో పాటు రేషన్ సరుకులను ఎండీయూ వాహనాల ద్వారా ఇంటి వద్దకు అందించడం హర్షణీయమంటున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా

మండలం		: అరకులోయ
పంచాయతీలు	:	14
గ్రామాలు	:	275
జనాభా	:	39000
సచివాలయాలు	:	18
ఆర్‌బీకేలు	:	18
మొత్తం రేషన్ కార్డులు	:	13,860
అంత్యోదయ అన్న యోజన కార్డులు	:	3097
హౌస్ హోల్డ్ రేషన్ కార్డులు	:	12769
ఎండీయూ వాహనాలు	:	13

లబ్ధిదారుల ఇంటి ముందుకు తీసుకువెళ్లి సరుకులు అందించే విధానాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని ప్రజలు కొనియాడుతున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పౌరసరఫరా ఆ శాఖ ద్వారా జగనన్న ప్రభుత్వం నాణ్యమైన రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తోంది. బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు, పంపిణీ చేస్తోంది .ఎండీయూ వాహనాల ద్వారా ప్రతీ ఇంటికి సరుకుల పంపిణీ సముయంలో వీఆర్‌ఓలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది తనిఖీలు చేస్తున్నారు. సరుకుల పంపిణీలో గ్రామ వలంటీర్లు దగ్గరుండి ప్రజలకు అందేలా చూస్తున్నారు. కార్డు లబ్ధిదారులు ఎక్కడైన సరుకులు తీసుకునేలా చర్యలు చేపట్టింది. అత్యవసర సమయాల్లో వాహన సిబ్బంది ఎక్కువ సమయం ఉండైనా పూర్తిస్థాయిలో సరకులు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సజావుగా రేషన్

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు రేషన్ బియ్యం, సరుకులు సజావుగా అందేలా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏర్పాటు చేసి నిఘా ఉంచాం. ఎండీయూ వాహనాలతో ఇంటి వద్దకే సరుకులు అందజేస్తున్నాం. లబ్ధిదారులు వేలిముద్రలు వేసి రేషన్ పొందేలా వీఆర్వోలు పర్యవేక్షిస్తున్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం.

– ఒలేసి ప్రశాంత్, డీటీ (సివిల్ సప్లయిస్), అరకులోయ

రేషన్ పంపిణీతో ఉపాధి



సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగులైన మాకు పని కల్పించారు. గ్రామంలో ఎండీయూ వాహనం వస్తే చాలు ఆనందంతో రేషన్ సరుకులు తీసుకుంటున్నారు, ఏ ఒక్కరూ మిగిలిపోయినా గ్రామ వలంటీర్ వారి వద్దరు వెళ్లి పిలుచుకువచ్చి సరుకులు ఇప్పిస్తున్నారు.

– పూజారి మధు, రేషన్ సరుకుల వాహనం డ్రైవర్, మాడగడ

ఇంటి వద్దకే రేషన్



గతంలో రేషన్ సరుకులు తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్లం. ఆలస్యంగా వెళ్లితే రేషన్ సరుకులు అయిపోందనే వారు,. ఇప్పుడు ఆ బాధలు లేకుండా సీఎం జగనన్న చేశారు. నేరుగా ఇంటి వద్దకే వచ్చి సైరన్ మోగించి సరుకులు ఇచ్చే పరిస్థితి ఏర్పడింది.

– కొర్రా సొన్ను, బి.గంగగుడ్డి, అరకులోయ

జగనన్నకు రుణపడి ఉంటాం



సీఎం జగనన్న ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్నారు. ఇంటి ముందుకు సరుకులు ఇచ్చేందుకు రేషన్ బండి వచ్చే ముందు గ్రామ వలంటీర్లు సమాచారాన్ని తెలియజేస్తున్నారు. దీంతో ఎటువంటి ఇబ్బంది లేకుండా సరకులు తీసుకుంటున్నాం. అన్ని పథకాలు అందిస్తున్న జగనన్నకు రుణపడి ఉంటాం.

– సాగర బ్యూల, సి.కాలనీ, అరకలోయ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రచ్చబండ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న అరకు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యలింగం, నేతలు



బందవీధిలో కల్వర్టు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ రాజుబాబు, నేతలు

హుకుంపేట: మండల కేంద్రంలోని సతకంపట్టు వద్ద పంచాయతీ నిధులు రూ.3లక్షలతో చేపట్టనున్న రచ్చబండ నిర్మాణ పనులకు జెడ్పీటీసీ సభ్యుడు, అరకు నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో శివారు గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎంపీపీ కూడా రాజుబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, వైస్ సర్పంచ్ గోవింద్, పార్టీ విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి భూషణ్, నాయకులు సత్తిబాబు, అనిల్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని బంధవీధిలో మండల ప్రజా పరిషత్ నిధులు రూ.10లక్షలతో చేపట్టనున్న కల్వర్టు, రోడ్డు, తాగునీటి ట్యాంకు నిర్మాణ పనులకు ఎంపీపీ కూడా రాజుబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గతంలో ఎన్నడులేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుందన్నారు. మండల పరిషత్ నిధులతో గ్రామల్లో ముమ్మరంగా అభివృద్ధి పనులు జరుగుతుందన్నారు. గడ్డికాలని గ్రామంలో తాగునీరు కోసం ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నామని తాగునీరు పథకం బావి నిర్మాణానికి నిధులు మంజురు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, సర్పంచ్‌లు వెంకటపూర్ణిమ, రూపదేవి, నాయకులు సత్తిబాబు, వెంకట్ పాల్గొన్నారు.

వైఎస్సార్ పశు బీమాపై అవగాహన



జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి నరసింహంను సత్కరిస్తున్న సిబ్బంది

మారేడుమిల్లి: వైఎస్సార్ పశు బీమాపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి నరసింహ అన్నారు. స్థానిక పశు వైద్యశాలను ఆయన బుధవారం సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు బీమా ప్రయోజనాల గురించి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయనను పశుసంవర్ధక సిబ్బంది ఘనంగా సత్కరించారు. సిబ్బంది సూర్యనారాయణమూర్తి, డాక్టర్ వీరేంద్ర, పి.సత్యనారాయణ, చిన్నాలుదొర తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం మృతికి సంతాపం

చింతపల్లి రూరల్: గూడెం కొత్తవీధి మండలం గుర్రలగొంది గ్రామం ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్న కొరాబు మధు(54) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన చింతపల్లి మండలం చౌడుపల్లిలో నివాసముంటున్నారు. హెచ్‌ఎం మధు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

సీఎం జగనన్న పాలనలోనే ఏజెన్సీ అభివృద్ధి

చింతపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే ఏజెన్సీ అభివృద్ధి జరిగిందని ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మండల కేంద్రంలో ఎంపీపీ అనూషదేవి అధ్యక్షతన, ఎంపీడీవో వీర సాయిబాబు ఆధ్వర్యంలో బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ నుంచి డాక్టర్ రుక్మిణి మాట్లాడుతూ నెలరోజుల్లో మరోక గైనిక్ ఆపరేషన్ థియేటర్ అందుబాటులోకి రానున్నట్టు చెప్పారు. గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి పనుల స్థితిగతులపై సర్పంచ్ దురియా పుష్పలత అధికారులను ప్రశ్నించారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ స్వర్ణలత మాట్లాడుతూ పనుల టెండర్ల మంజూరు కోసం నివేదిక పంపామని, త్వరలో ప్రారంభిస్తామన్నారు. మంజూరైన పనులకు సంబంధించిన వివరాలను గిరిజన సంక్షేమ శాఖాధికారులు ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లకు తప్పనిసరిగా తెలియజేయాలని ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య సూచించారు. వైస్ ఎంపీపీలు వెంగళరావు, శారద, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ అనూషదేవి

క్రీడలతో మానసిక ఉల్లాసం

జి.మాడుగుల: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని సీఆర్‌పీఎఫ్ 198 బీఎన్ కమాండింగ్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ కె.ఆర్.రమేష్‌కుమార్ అన్నారు. స్థానిక పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం సీఆర్‌పీఎఫ్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాం ఆఫీస్ హెడ్ కో రాజేష్ పాండే ఆదేశాల మేరకు నుర్మతి (ఆర్మ్‌డ్ అవుట్ పోస్టు)ఏవోపీ కమాండెంట్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక స్థైరాన్నిస్తాయని యువత క్రీడ పట్ల దృష్టి సారించాలని సూచించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. వాలీబాల్ పోటీల్లో విజేత టీమ్‌లకు షీల్డ్, వాలీబాల్, టీషర్టులు అందజేశారు. సీఐ రమేష్, ఎస్ఐ శ్రీనివాస్, సీఆర్‌పీఎఫ్, పోలీసు సిబ్బంది, పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.



టోర్నీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న సీఆర్‌పీఎఫ్ కమాండింగ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌కుమార్

ఫైలేరియా నిర్మూలనకు విశేష కృషి

రాజవొమ్మంగి: ఫైలేరియా నిర్మూలనకు విశేష కృషి చేస్తున్నట్టు మలేరియా, ఫైలేరియా జోనల్ కేంద్రం, రాజమహేంద్రవరానికి చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ బి.ఎల్.ఎస్.కుమార్ చెప్పారు. అల్లూరి జిల్లాలో ఫైలేరియా వ్యాధి నిర్ధారణకు చేపట్టిన రక్తపూతల సేకరణ సర్వేను ఆయన బుధవారం పరిశీలించారు. ఫైలేరియా నిర్ధారణకు చేపడుతున్న రక్తపూతల సేకరణ సర్వేలో ఇప్పటివరకు జిల్లాకు 5,050 మంది చొప్పున 8 జిల్లాలో 40,400 మంది రక్త పూతలను సేకరించి, విజయవాడ ల్యాబ్‌కు పంపినట్టు చెప్పారు. ఇందులో ఎవరికైనా పాజిటివ్ వస్తే వెంటనే చికిత్స ప్రారంభిస్తామన్నారు. 12 రోజుల పాటు మందులు వాడితే ఆ వ్యాధి సమూలంగా తగ్గిపోతుందన్నారు. ఫైలేరియా వ్యాధిని విస్తరింప జేసే క్యూలెక్స్ దోమల ఉనికి కోసం స్థానిక వాల్మీకి నగర్‌లో జరిగిన ఇంటింటా సర్వేలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట ఎంపీహెచ్‌వో రవి, స్థానిక మలేరియా యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, సిబ్బంది నాగేశ్వరరావు, లక్ష్మయ్య, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న ఏడీ కుమార్

గిరిజనుల అభ్యున్నతే జగనన్న ధ్యేయం

గూడెంకొత్తవీధి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే గిరిజను అభ్యున్నతి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండలంలోని జర్రెల, వంచుల, మొండిగెడ్డ పంచాయతీల్లోని మారుమూల గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ బోయినకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, వంశీ కృష్ణ, సర్పంచ్‌లు ప్రియాంక, నాగరాజు, కాసులమ్మ ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, నాయకులు గిరి, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులతో మాట్లాడుతున్న పాడేరు అసెంబ్లీ సమన్వయకర్త విశ్వేశ్వరరాజు

దుంబ్రిగుడ: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారన్నారు. మండలంలోని సొవ్వ, మాలింగవలస గ్రామంలో ఆయన బుధవారం పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ సుపరిపాలన అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి, జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా చేద్దామని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి, ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు శాంతి, ఎంపీటీసీ సభ్యులు రామారావు, పాపారావు, నాయకులు గోపాల్, రవిప్రసాద్, పరుశురాం, తుమ్‌నాథ్, నర్సింహరావు, గణపతి తదితరులు పాల్గొన్నారు.



మాలింగవలసలో పర్యటించిన అరకు అసెంబ్లీ సమన్వయకర్త మత్స్యలింగం, నేతలు

వేరుశనగ విత్తనాల పంపిణీ

వై.రామవరం: మండలంలోని యార్లగడ్డ గ్రామ రైతు భరోసా కేంద్రంవద్ద బుధవారం ఆ గ్రామ రైతులకు పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా నూరుశాతం ప్రభుత్వ సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు, జిప్సమ్ ఎరువులు పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ ఏఓ ఉషారాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ కరణం కనకరాజు, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ చిరంజీవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నూరుశాతం ప్రభుత్వ సబ్సిడీపై అందజేస్తున్న వేరుశనగ విత్తనాలను, జిప్సమ్ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆ రైతు భరోసా కేంద్రం పరిధిలోని 25 మంది రైతులకు 15 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు, 5 టన్నుల జిప్సమ్ ఎరువులను ఉచితంగా రైతులకు అందజేశారు. అగ్రికల్చర్ అసిస్టెంటులు, రైతులు పాల్గొన్నారు.



యార్లగడ్డ ఆర్‌బీకేలో వేరుశనగ విత్తనాలను అందజేస్తున్న నేతలు తదితరులు

గిరిజన సంస్కృతిని పరిరక్షించుకోవాలి


మారేడుమిల్లి: వై.రామవరం మండలం గుర్తేడు బాలురు ఆశ్రమ పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం ఎం.సుందర్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలన్నారు. రాజమండ్రిలోని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో ఈనెల 5,6 తేదీల్లో జరిగిన సాంస్కృతి ఉత్సవాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు.



సాంస్కృతిక ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

చింతపల్లిరూరల్: మండలంలోని గొందిపాకలలో రూ.11.20లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య బుధవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో వీరసాయిబాబు, సర్పంచ్ గొపాల్, ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు, ఎంపీటీసీలు మోహన్‌రావు, లోవరాజు, సీడీపీవో రమణి, సూపర్‌వైజర్లు విజయకుమారి, ఉన్నీషా పాల్గొన్నారు.



అంగన్‌వాడీ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు తదితరులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజవొమ్మంగి: మండలంలోని రాజవొమ్మంగి, అప్పలరాజుపేట గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇన్‌చార్జి డిప్యూటీ ఇంజినీర్ వై.మల్లిఖార్జునరావు తెలిపారు. జంగిల్ క్లియరెన్స్ తదితర పనులు చేపడుతున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.